జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 198 | SANDESHAM TIMES | ఆదివారం 14 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



## నియామక పత్రాల అందజేతకు ముహూర్తం ఫిక్స్

**ఆంధ్రప్రదేశ్‌లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి గమనిక**

- ఆంధ్రప్రదేశ్‌లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి గమనిక.....
- వీరికి డిసెంబర్ 16న నియామక పత్రాలు
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమం
- మంగళగిరిలో ఏర్పాట్లు
- ఏర్పాట్లను హెూం మంత్రి పరిశీలించారు

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**

ఆంధ్రప్రదేశ్‌లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ముఖ్య గమనిక, వీరికి డిసెంబర్ 16న నియామక పత్రాలు అందిస్తారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుంది. మంగళగిరిలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లను హెూం మంత్రి వంగలపూడి అనిత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఏపీలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైనవారికి డిసెంబర్16వ తేదీ నియామక పత్రాలు అందజేయనుంది. ఈ విషయాన్ని ఏపీ హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లోని పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో హెూం మంత్రి అనిత శనివారం ఈ కార్యక్రమం ఏర్పాట్లను

మిగతాది 2 లో...

## మెస్సీ టీమ్ మీద సింగరేణి ఆర్ఆర్ జట్టు విజయం



2

**సాకర్ స్టార్ లియోనాల్ మెస్సీ హైదరాబాద్‌లో సందడి**

- ఉప్పల్ వేదికగా జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పాల్గొన్నారు
- అపర్ణ మెస్సీ టీమ్, సింగరేణి ఆర్ఆర్ టీమ్ మధ్య మ్యాచ్
- సింగరేణి జట్టు గెలుపొందింది
- సింగరేణి ఆర్ఆర్ జట్టు తరుపున సీఎం రేవంత్ రెడ్డి

## రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతం

**ఎన్టీఆర్ పోరాటానికి స్వర రూపం.. ఘనంగా ఆడియో బుక్**

- హాజరైన ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి
- ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనదని వెల్లడి
- సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**

రాష్ట్ర, దేశ రాజకీయాల్లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ముద్ర శాశ్వతమైనదని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి

మిగతాది 2 లో...



## అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు





**జాతీయం, సందేశం టైమ్స్ :**

కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి కలకలం రేపింది. తన మద్దతుదారుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. ఇక్బాల్ హుస్సేన్ మాటలను ఎవరూ నమ్మవద్దని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం వ్యాఖ్యానించారు. అంతకుముందు, ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, జనవరి 6న డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. "6, 9 తేదీలు డీకేకు అదృష్ట సంఖ్యలు. ఆయనకు అవకాశం ఇవ్వాలన్న డిమాండ్‌పై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తోంది. పార్టీ నిర్ణయానికి మేమంతా కట్టుబడి ఉంటాం" అని ఆయన పేర్కొన్నారు. ఇక్బాల్ వ్యాఖ్యలకు మరో ఎమ్మెల్యే శివగంగ బసవరాజ్ కూడా మద్దతు పలికారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ.. నాయకత్వ మార్పు విషయంలో పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నాయకత్వ మార్పుపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ నాయకత్వం పలుమార్లు హెచ్చరించినప్పటికీ, నేతలు వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. కాగా, తన బలాన్ని ప్రదర్శించేందుకు విందు సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్న ప్రచారాన్ని కూడా డీకే శివకుమార్ కొట్టిపారేశారు. తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని, పార్టీలో ముఖ్యమంత్రితో సహా 140 మంది ఎమ్మెల్యేలు ఒకే గ్రూప్ అని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారు

- డబ్బు సంచులతో ప్రలోభ పెట్టారని, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణ
- ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు చూశారన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని వ్యాఖ్య

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**

అధికారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికలకు తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మెదక్ జిల్లాలోని పాపన్నపేట,



## ఒక్కరోజు ధాన్యం కొనుగోళ్లలో రికార్డు

**గత ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్న ఎమ్మెల్యే ఏలూరి**

- ఒక్కరోజే 1.46 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు
- 24 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామన్న ప్రభుత్వం
- వైసీపీ హయాంలోని రూ.1,674 కోట్ల బకాయిలు క్లియర్
- పండ్లు, చేపల ఉత్పత్తిలో ఏపీకి దేశంలోనే అగ్రస్థానం

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసిన కూటమి ప్రభుత్వం, ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించిందని పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే



## బలవంతపు వసూళ్లు చేస్తే జైలే

**ట్రాన్స్‌జెండర్లకు సీపీ సజ్జనార్ వార్నింగ్**

- చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ
- అమీర్‌పేటలో సుమారు 250 మందితో పోలీసుల సమావేశం
- వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు
- ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని గౌరవంగా బతకాలని సూచన

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**

శుభకార్యాలు, ఇతర వేడుకల వద్ద బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జైలుకు పంపిస్తామని హైదరాబాద్ పోలీస్

2



# తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారు

ఘనపూర్ మండలాల్లో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన 26 మంది నూతన సర్పంచులు ఈరోజు హరీశ్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్ రావు వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబ్బు సంచులతో ప్రలోభపెట్టాలని చూసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని అన్నారు. నామినేషన్ల దశ నుంచే బీఆర్ఎస్ మద్దతుదారు అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఏకగ్రీవాల పేరుతో బెదిరించినప్పటికీ తమ కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాను వదలలేదని, ఈ గెలుపు బీఆర్ఎస్ కార్యకర్తల మనోధైర్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. పైగా కేసీఆర్ ఇస్తున్న పథకాలకు కోతలు పెట్టారని, ఈ మోసాన్ని ప్రజలందరూ గమనించారని వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారని అన్నారు. ముఖ్యంగా గిరిజన తండాల్లో మన అభ్యర్థులు, గిరిజన బిడ్డలు సర్పంచులుగా గెలవడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోసం, బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే గెలిచారని అన్నారు. ప్రభుత్వం సహకరించకపోయినప్పటికీ బీఆర్ఎస్ మద్దతుదారులు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలబడి కొట్లాడి సాధించుకుందామని అన్నారు.

# బలవంతపు వసూళ్లు చేస్తే జైలే

కమిషనర్ వీసీ సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లను హెచ్చరించారు. ఇటీవల కాలంలో వీరిపై ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఈ మేరకు అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సీపీ సజ్జనార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాహాలు, ఇతర కార్యక్రమాల్లో గుంపులుగా వెళ్లి ప్రజలను ఇబ్బంది పెట్టడం, పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేయడం వంటి చర్యలను మానుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు పెరిగిపోయాయని, ఇది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీఐడీ, మహిళా భద్రతా విభాగం అదనపు ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారం కోసం 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమకు ఎలాంటి సమస్య ఎదురైనా, వేధింపులకు గురైనా తక్షణమే ఈ విభాగాన్ని సంప్రదించవచ్చని ఆమె సూచించారు. వారి సమస్యల పరిష్కారానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చారు సిన్హా హామీ ఇచ్చారు.

# నియామక పత్రాల అందజేతకు ముహూర్తం ఫిక్స్

పరిశీలించారు. డీఐజీ ఏసుబాబు, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఏర్పాట్లు పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. మరోవైపు డిసెంబర్ 16న జరిగే కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో పాటుగా వారి కుటుంబసభ్యులతో హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు డిసెంబర్ 22 నుంచే కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి శిక్షణ ప్రారంభించనున్నారు. మొత్తం 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రభుత్వం పరీక్షలు నిర్వహించింది. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం 5,551 మంది ఫిట్ ఫర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ అందుకున్నారు. వీరికి 9 నెలల పాటు రెండు దశలుగా శిక్షణ అందిస్తారు. నాలుగున్నర నెలల పాటు తొలుత ట్రైనింగ్ అందిస్తారు. ఆ తర్వాత వారం రోజుల పాటు సెలవులు ఉంటాయి. ఆ తర్వాత రెండో విడతగా మరో నాలుగున్నర నెలలు ట్రైనింగ్ ఇస్తారు. ఆ తర్వాత వీరికి పోస్టింగులు ఇస్తారు. మరోవైపు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి..శిక్షణా కేంద్రాల్లో పోలీసు విధులకు సంబంధించిన అన్ని రకాల శిక్షణ అందిస్తారు. శారీరక దారుఢ్యంతో పాటుగా, ఆయుధాల వాడకంపైనా అవగాహన కల్పిస్తారు. అలాగేచట్టాలపై అవగాహన కల్పిస్తారు. ప్రజలతో వ్యవహరించే తీరు గురించి వివరిస్తారు. చట్టాలపై అవగాహన కల్పించడం కోసం కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ప్రత్యేక తరగతులను కూడా నిర్వహిస్తారు. 9 నెలల పాటు ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత పాసింగ్ ఔట్ పరేడ్ అనంతరం.. వీరికి పోస్టింగులు అందిస్తారు.

# మెస్సీ టీమ్ మీద సింగరేణి ఆర్ఆర్ జట్టు విజయం




**తెలంగాణ, సందేశం టైమ్స్ :** సాకర్ స్టార్ లియోనాల్ మెస్సీ హైదరాబాద్‌లో సందడి చేశారు. ఉప్పల్ వేదికగా జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పాల్గొన్నారు. అపర్ణ మెస్సీ టీమ్, సింగరేణి ఆర్ఆర్ టీమ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సింగరేణి జట్టు గెలుపొందింది. సింగరేణి ఆర్ఆర్ జట్టు తరుపున సీఎం రేవంత్ రెడ్డి బరిలోకి దిగి గోల్ సాధించడం విశేషం. మ్యాచ్ అనంతరం విజేతకు మెస్సీ ట్రోఫీని బహూకరించారు. ఈ మ్యాచ్ చూడటానికి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా హాజరయ్యారు. ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సింగరేణి ఆర్ఆర్ జట్టు విజయం సాధించింది. సింగరేణి ఆర్ఆర్ జట్టు తరుపున సీఎం రేవంత్ రెడ్డి.. అపర్ణ మెస్సీ ఆల్ స్టార్స్ నుంచి ఫుట్‌బాల్ దిగ్గజం లియోనాల్ మెస్సీ గ్రౌండ్‌లోకి దిగడం అభిమానులను ఉర్రూతలూగించింది. శనివారం రాత్రి 8 గంటలకు ప్రారంభమైన ఈ ఫుట్ బాల్ మ్యాచ్‌లో.. ప్రారంభంలోనే సింగరేణి ఆర్ఆర్ జట్టు వరుసగా రెండు గోల్స్ సాధించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గ్రౌండ్లోకి దిగడమే కాకుండా.. ఒక గోల్ సాధించి మ్యాచ్ చూడటానికి వచ్చిన వారికి మజాను పంచారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్?లో అడుగుపెట్టిన రేవంత్ రెడ్డి వచ్చీ రావటంతోనే గోల్ కొట్టి అలరించారు. దీంతో అభిమానుల కేరింతలతో ఉప్పల్ స్టేడియం మార్మోగింది. ఆ తర్వాత లియోనాల్ మెస్సీ కూడా గ్రౌండ్లోకి దిగి సీఎం రేవంత్ రెడ్డితో కలిసి సరదాగా కాసేపు ఫుట్ బాల్ ఆడారు. మ్యాచ్ పూర్తైన తర్వాత సింగరేణి ఆర్ఆర్ జట్టుకు మెస్సీ ట్రోఫీని అందజేశారు. అలాగే అపర్ణ మెస్సీ ఆల్ స్టార్స్ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రోఫీని అందించారు. మ్యాచ్ సందర్భంగా మెస్సీ, రోడ్రిగో, సీఎం రేవంత్ రెడ్డి స్టేడియంలో చుట్టూ తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదం చేశారు. మరోవైపు తమ అభిమాన క్రీడాకారుణ్ని చూసేందుకు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మ్యాచ్ సందర్భంగా తెలంగాణ గురుకుల పాఠశాలల విద్యార్థులతో మెస్సీ ముచ్చటించారు. గురుకుల పాఠశాలల నుంచి వచ్చిన నాలుగు జూనియర్ టీమ్స్‌తో మాట్లాడిన మెస్సీ, వారికి ఫుట్‌బాల్ మెళకువలు అందించారు. మరోవైపు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా హాజరయ్యారు. గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా లియోనాల్ మెస్సీ హైదరాబాద్? వచ్చారు. కలకత్తా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మెస్సీ.. అక్కడి నుంచి ఫలక్ నుమా ప్యాలెస్? చేరుకున్నారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో లియోనాల్ మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్?లో నిర్వహించిన మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో లియోనాల్ మెస్సీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అక్కడి నుంచి ఉప్పల్ స్టేడియానికి చేరుకుని మ్యాచ్‌లో పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతం




పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ జీవితంలోని చారిత్రక ఘట్టమైన '1984 ఆగస్టు ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం'పై విక్రమ్ పూల రచించిన 'సజీవ చరిత్ర' పుస్తకం ఆడియో వెర్షన్ ను ఆమె ఆవిష్కరించారు. జయప్రద ఫౌండేషన్, టీడీ జనార్దన్ నేతృత్వంలోని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సంయుక్తంగా శనివారం హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో (%ఖీచీజజ%) ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పురందేశ్వరి మాట్లాడుతూ, 1984 నాటి పరిరక్షణోద్యమం కేవలం ఎన్టీఆర్ జీవితంలోనే కాక, దేశ రాజకీయాల్లోనూ ఒక కీలక మలుపు అని అభివర్ణించారు. ఆనాడు పార్టీ ఫిరాయింపులు, ప్రభుత్వాలను కూల్చే అనైతిక చర్యలు సర్వసాధారణంగా ఉండేవని, కానీ ఎన్టీఆర్ చేసిన పోరాటం వల్లే దేశంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం (1985 నాటి 52వ రాజ్యాంగ సవరణ) అమల్లోకి వచ్చిందని గుర్తుచేశారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటులో, ఆయన పేరిట నాణెం విడుదల చేయించడంలో తన వంతు కృషి చేసి, తండ్రి రుణం కొంతమేర తీర్చుకోగలిగానని ఆమె పేర్కొన్నారు. ఎన్టీఆర్ భావజాలాన్ని వ్యాపింపజేస్తున్న లిటరేచర్ కమిటీ సభ్యులను, చైర్మన్ టీడీ జనార్దన్‌ను ఆమె అభినందించారు. కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్ స్వాగతోపన్యాసం చేస్తూ, తెలుగునాట రాజకీయాలను 'ఎన్టీఆర్‌కు ముందు, ఎన్టీఆర్ తర్వాత' అని చూడాల్సి ఉంటుందని అన్నారు. ఎందరో ముఖ్యమంత్రులు పాలించినా, ప్రజల గుండెల్లో నిలిచిపోయింది ఒక్క ఎన్టీఆర్ మాత్రమేనని చెప్పారు. ఎన్టీఆర్ సిద్ధాంతాలను భావి తరాలకు అందించే లక్ష్యంతో కమిటీని ఏర్పాటు చేశామని, ఇప్పటికే పలు పుస్తకాలు ప్రచురించామని, 'అన్న ఎన్టీఆర్' యూట్యూబ్ ఛానల్ ప్రారంభించామని తెలిపారు. ఎన్టీఆర్ పేరును అజరామరం చేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. సీనియర్ నేత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ, ఎన్టీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. అతి సామాన్యుడైన తనను ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. పేదవాడి ఆకలి తెలిసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన తన గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని తెలిపారు. ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ, 1984 నాటి క్లిష్ట పరిస్థితులను వివరించారు. ఒకవైపు తల్లి క్యాన్సర్‌తో బాధపడుతుంటే, మరోవైపు తండ్రి అమెరికాలో గుండె ఆపరేషన్ చేయించుకుని తిరిగి వచ్చిన వెంటనే పదవి నుంచి దించారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు విశ్రాంతి సూచించినా లెక్కచేయకుండా, ప్రజాస్వామ్యం కోసం ఆయన పోరాడిన తీరును స్మరించుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, 'మా తెలుగు తల్లికి' గీతాన్ని ఆలపించారు. రచయిత విక్రమ్ పూల పుస్తక విశేషాలను సభకు పరిచయం చేశారు. ఈ ఆడియో పుస్తకానికి గాత్రధారణ చేసిన గాయత్రిని పురందేశ్వరి, టీడీ జనార్దన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత కేఎస్ రామారావు, నందమూరి రామకృష్ణ, పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక్కరోజు ధాన్యం కొనుగోళ్లలో రికార్డు



ఏలూరి సాంబశివరావు తెలిపారు. శనివారం ఆయన మంగళగిరిలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, ధాన్యం విక్రయించిన రైతులకు కేవలం 24 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని, తద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,674 కోట్ల బకాయిలను కూడా తమ ప్రభుత్వం పూర్తిగా చెల్లించిందని ఆయన స్పష్టం చేశారు.

**కొనుగోళ్లలో పారదర్శకత, వేగం**

2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో భాగంగా రైతుల నుంచి రూ. 12,200 కోట్ల విలువైన 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఏలూరి వివరించారు. ఇప్పటివరకు 3.24 లక్షల మంది రైతుల నుంచి 20.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, రూ. 4,609 కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఒక్కరోజే 1.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించామన్నారు. దళారుల ప్రమేయం లేకుండా, రైతులు మోసపోకుండా ఉండేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ధాన్యం అమ్మాలనుకునే రైతులు 73373-59375 నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపితే పూర్తి వివరాలు వాయిస్ మార్గదర్శకం ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.

**గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

ఈ సందర్భంగా ఏలూరి సాంబశివరావు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ రెడ్డి పాలనలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ధాన్యం కొనుగోళ్లలో దళారులదే రాజ్యంగా మారిందని ఆరోపించారు. 2023-24లో రెండు సీజన్లు కలిపి కేవలం 43 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి, నెలల తరబడి డబ్బులు చెల్లించకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. వైసీపీ పాలనలో రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో మూడో స్థానానికి, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానానికి చేరిందని రైతు సంఘాల నివేదికలను ఉటంకించారు.

**రైతు సంక్షేమమే లక్ష్యం**

చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఏలూరి అన్నారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రెండు విడతల్లో 46 లక్షల మంది రైతులకు రూ. 6,310 కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. మామిడి, పొగాకు, మిర్చి, టమాటా వంటి పంటలకు మద్దతు ధర కల్పించేందుకు రూ. 850 కోట్లు కేటాయించామన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం పండ్లు (1.93 కోట్ల టన్నులు), చేపల (51.58 లక్షల టన్నులు) ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం రాష్ట్ర వ్యవసాయ రంగ పటిష్టతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఉత్పత్తి నుంచి గిట్టుబాటు ధర, ఆర్థిక భరోసా వరకు ప్రతి దశలోనూ రైతుకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు.

## రాజకీయ సమీకరణలో భాగంగా

# తెలంగాణకు విచ్చేసిన మాజీ సీఎం అఖిలేష్ యాదవ్

**ఘన స్వాగతం పలికిన బిసి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్..**





**శేరిలింగంపల్లి సందేశం టైమ్స్ ప్రతినిధి..** ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్ టైగర్ అఖిలేష్ యాదవ్ రాజకీయ సమీకరణ కోసం తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా స్వాగతం పలికి అక్కున చేర్చుకున్న బీసీ నాయకులు అంజన్ కుమార్ యాదవ్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మాజీ ముఖ్యమంత్రి ఉత్తర ప్రదేశ్ టైగర్ అఖిలేష్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు రావడం రాజకీయ సమీకరణలు ,అందరినీ ఏకం చేసే క్రమంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ అంజన్ కుమార్ యాదవ్ కేటీఆర్ హరీష్ రావు అన్ని పార్టీల నాయకులను కలవడం జరిగింది. బి సి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్రయాదవ్ దగ్గరుండి అఖిలేష్ యాదవ్ ప్రకటించిన బీసీ ముఖ్యమంత్రి తెలంగాణలో కూడా రావడానికి కృషిచేసి పూర్తి సంపూర్ణ మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మొదటగా కాంగ్రెస్ అలయన్స్ గ్రూప్ అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అంజన్ కుమార్ యాదవ్ మాజీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యులు ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కల్పించడం జరిగింది. టిఆర్ఎస్ కేటీఆర్ హరీష్ రావులను తలసాని శ్రీనివాస్ యాదవ్ దగ్గరుండి కల్పించడం జరిగింది. అఖిలేష్ యాదవ్ కి సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసి వెంట ఉండి బేరి రామచంద్ర యాదవ్ ముఖ్యమంత్రి ని ప్రతిపక్ష లీడర్స్ కేటీఆర్ హరీష్ రావు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ని అనేకమంది పెద్దలను కలిపించి 80 శాతం ఉన్న బహుజనులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ ముఖ్యమంత్రి అయ్యేవరకు మేము పోరాటం చేస్తున్నామని పోరాటానికి బీసీ నాయకునిగా అఖిలేష్ యాదవ్ కూడా సంపూర్ణ సహకారం మద్దతుప్రకటించాలని బేరి రామచందర్ యాదవ్ విన్నవించుకున్నారు, అఖిలేష్ యాదవ్ కూడా అనుకూలంగా స్పందించి ఏ పార్టీ గెలిచిన బీసీ ముఖ్యమంత్రి రావడం ఖాయం ఒకవేళ హంగ్ అసెంబ్లీ వస్తే ముఖ్యపాత్ర బీసీలదే ఉంటుందని నాకు చేతనేనంత సహాయం మద్దతు చేస్తానని బేరి రామచందర్ యాదవ్ కి హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రణాళిక ద్వారా బీసీలందరిని ఏకం చేసి చైతన్యం చేస్తూ 54 శాతం ఉన్న బీసీలను అసెంబ్లీ పార్లమెంట్లో కూడా కనీసం 50% ఎంపీ ఎమ్మెల్యే సీట్లు గెలిచేప్రణాళిక సిద్ధం చేశామని అఖిలేష్ యాదవ్ సాక్షిగా, తలసాని శ్రీనివాస్ యాదవ్ , అంజన్ కుమార్ యాదవ్ , గడ్డం శ్రీనివాస్ యాదవ్ అదే రకంగా బీసీ నాయకులందరూ పార్టీలకతీతంగా బీసీ ఉద్యమానికి మద్దతు పలకాలని కోరడం జరిగింది. అఖిలేష్ యాదవ్ పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీ రెండవ అత్యధిక సీట్లు 37 సీట్లు గెలుచుకున్నందున ముందు ముందు ఆల్ ఇండియా చిన్న పార్టీలందరినీ ఏకం చేయాలని ఆయన రాజకీయ పర్యటన సారాంశం కనబడుతోంది.బీసీ ఐక్యవేదిక అధ్యక్షునిగా బేరి రామచంద్ర యాదవ్ ప్రకటన చేస్తూ తలసాని శ్రీనివాస్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ బీసీ నాయకులు అందరూ మీ మీ పార్టీలో ఉన్న కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా బీసీ ఐక్యవేదికకు మద్దతు ప్రకటించాలని అఖిలేష్ ముందే వాళ్లను కోరడం జరిగింది.బీసీ వేదిక నాయకులు అఖిలేష్ యాదవ్ వెంటనే విజయవంతంగా చేయడం జరిగింది. అఖిలేష్ యాదవ్ కు స్వాగత సత్కారాలు అందించినవారు అంజన్ కుమార్ యాదవ్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అనిల్ కుమార్ యాదవ్ ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, బీసీ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్,కార్యదర్శి హరికృష్ణ చారి బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయం కీ అల్లావుద్దీన్ పటేల్ 150 సిమెంట్ బస్తాల వితరణ.



**శేరిలింగంపల్లి సందేశం టైమ్స్ ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు అల్లావుద్దీన్ పటేల్ ఆర్థిక సహకారం తో ప్రేమ నగర్ బ్లాక్ 2 అభయాంజనేయ స్వామి దేవాలయానికి 50,000/-( 150 బస్తాలు సిమెంట్ బాగ్స్) ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మారబోయిన రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, సంగారెడ్డి,శ్రీనివాస్ గౌడ్ , నిమ్మలరామకృష్ణ గౌడ్ లు పాల్గొన్నారు. బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ అల్లావుద్దీన్ మైనారిటీ అయి ఉండి హిందూ దేవాలయంకు 50,000 రూపాయల ఆర్థిక సహాయం చేయటం చాలా గొప్ప విషయం అని,కొండాపూర్ డివిజన్ లో ప్రజలకు చేస్తున్న సహాయ సహకారాలు గర్వించదగిన విషయం అని,మునుముందు కొండాపూర్ డివిజన్ ప్రజలకు అండదండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తారని తెలియచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంతోష్, బాలరాజ్,గౌస్,అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మసీద్ బండ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల సమావేశం ..



**శేరిలింగంపల్లి సందేశం టైమ్స్** శనివారంరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్‌బండ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ను చందానగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి నవతా రెడ్డి, మిద్దెల మల్లారెడ్డి , మాధాపూర్ డివిజన్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ , కొండాపూర్ డివిజన్ నాయకుడు అల్లావుద్దీన్ పటేల్, సంగారెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్, కార్పొరేటర్ డివిజన్ స్థాయి ప్రస్తుత పరిస్థితులు, పార్టీ బలోపేతం, రానున్నకార్పొరేషన్ ఎన్నికల్లోఐక్యంగా పనిచేయాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.రాబోయే రోజుల్లో అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్నారు. దానికి అనుగుణంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి బి ఆర్ ఎస్ పార్టీ పునర్వైభవం కోసం సమన్వయం తో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సాగర్, చారి, సంతోష్, వెంకట్ రెడ్డి, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఇతర కార్య కర్తలు పాల్గొన్నారు.

## కొండపాక సర్పంచ్ బరిలో మంచాల అనసూయ కనకరాములు



**సందేశం టైమ్స్** సిద్దిపేట జిల్లా కొండపాక సర్పంచ్ బరిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మంచాల అనసూయ కనకరాములు కు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీ తో గెలిపించాలని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,అన్నారు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి అనసూయ కనకరాములు కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,చిట్టి మాధురి, పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కొండపాక గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మంచాల అనసూయ కనకరాములకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని, కొండపాక లో నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసి కొండపాక గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ ఆరుట్ల లక్ష్మీ కనకయ్య, సతీష్ రెడ్డి, చిగురిపల్లి శేఖర్, నల్ల యాదగిరి, శివప్రసాద్, సాయి, కనకరాజు, రాజు, నరసింగరావు, సందీప్, అనిల్, నవీన్, ప్రశాంత్, స్వామి, గ్రామం యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఉద్ధిపంటపై ప్రకృతి పగ..



**పులివెందుల డిసెంబర్ 13 (సందేశం టైమ్స్):** ఈ ఏడాది సాగు చేసిన ఉద్ది పంట రైతులను తీవ్రంగా నిరాశకు గురిచేసింది. వాతావరణం అనూహ్యంగా ప్రతికూలించడంతో విత్తనం నాటిన దశ నుంచే పంటకు ఇబ్బందులు మొదలయ్యాయి. వర్షాభావం, మధ్యలో అకస్మాత్తు వర్షాలు, ఉష్ణోగ్రతల మార్పులతో ఉద్దీ పంట ఎదుగుదల సరిగా జరగక దిగుబడి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. సాధారణంగా ప్రతి ఏడాది ఉద్ది పంటను రైతులు కుటుంబ అవసరాలకు వినియోగించుకొని, మిగిలిన దిగుబడిని విక్రయించి కొంత ఆర్థిక లాభం పొందేవారు. తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం ఇస్తుందన్న నమ్మకంతో రైతులు ఈ పంటపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. అయితే ఈసారి ప్రకృతి ప్రతికూలతలు ఉద్ది పంటపై తీవ్ర ప్రభావం చూపించాయి. దిగుబడి లేకపోవడంతో పెట్టుబడి కూడా తిరిగిరాక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు పంట కోయడం కూడా వదిలేసి, దుక్కులు వేసి మళ్లీ పొలం సిద్ధం చేసే పరిస్థితికి చేరుకున్నారు. దీనివల్ల రైతులపై అప్పుల భారం మరింత పెరిగింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం స్పందించి ఉద్దీ పంట సాగుచేసిన రైతులకు తగిన పరిహారం అందించాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించి, భవిష్యత్తులో ఇలాంటి నష్టాలు తక్కువయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలవడమే ఇప్పటి అత్యవసర అవసరమని రైతులు అభిప్రాయపడుతున్నారు.

# రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సూర్యాపేట జిల్లా సిద్ధం



**సందేశం టైమ్స్, సూర్యాపేట, డిసెంబర్ 13:** సూర్యాపేట జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం ఆయన నడిగూడెం, కోదాడ, అనంతగిరి మండలాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నడిగూడెం మండలంలో 16 గ్రామపంచాయతీలకు గాను ఒకటి ఏకగ్రీవమైందని, మిగిలిన 15 గ్రామపంచాయతీలకు 136 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోదాడ మండలంలో 16 గ్రామపంచాయతీలలో 2 ఏకగ్రీవమైందని, మిగతా 14 గ్రామపంచాయతీలకు 138 పోలింగ్ కేంద్రాల ద్వారా ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే అనంతగిరి మండలంలో 20 గ్రామపంచాయతీలకు గాను 3 ఏకగ్రీవమైందని, మిగిలిన 17 గ్రామపంచాయతీలకు 139 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారులు పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు జోనల్ అధికారులతో కలిసి చేరుకుని అక్కడే రాత్రి బస చేసి, పోలింగ్‌కు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు, పోలింగ్ కేంద్రాల పరిధిలో శాంతి భద్రతలు కాపాడాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా అనుకోని ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే మండల లేదా జిల్లా స్థాయి అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 1 గంట తర్వాత కూడా ఓటర్లు లైన్‌లో ఉంటే వారికి టోకెన్లు జారీ చేసి ఓటు వేయించాలన్నారు. పెద్ద గ్రామపంచాయతీలలో ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్నట్లయితే లెక్కింపుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ కేంద్రం దూరంగా ఉన్నచో స్టేజ్%-××% రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో పోలీస్ ఎస్కార్ట్‌తో బ్యాలెట్ బాక్సులు తరలించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత జిల్లా ఎన్నికల అధికారి, జనరల్ అబ్జర్వర్ అనుమతి తీసుకున్న అనంతరమే ఫలితాలు ప్రకటించాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ ప్రారంభం నుంచి అధికారులు అందుబాటులో ఉంటారని, ఫోన్ కాల్ లేదా వాట్సాప్ ద్వారా అనుమతి తీసుకుని ఫలితాలు ప్రకటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన తర్వాత బ్యాలెట్ బాక్సులు, వాడని కవర్లు, ఇతర మెటీరియల్‌ను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాలని చెప్పారు. ఎన్నికల సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రెండో విడత పోలింగ్‌ను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎలక్షన్ స్పెషల్ అధికారులు సతీష్, శ్రీనివాస్, ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీవోలు మాల్సూర్, ఇషాక్ హుస్సేన్, హరిసింగ్, తహసీల్దార్లు రామకృష్ణ రెడ్డి, వాజిద్ అలీ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు




# పొగమంచు పరిస్థితుల్లో విమానాల నిర్వహణకు సంసిద్ధత : రాజమండ్రి విమానాశ్రయంలో డ్రై రన్





**(సందేశం టైమ్స్ - రాజమహేంద్రవరం, మదరపూడి)** శీతాకాలంలో పొగమంచు కారణంగా విమానాల ఆలస్యం లేదా అంతరాయాలు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో, రాజమండ్రి విమానాశ్రయంలో భారత విమానాశ్రయాల అథారిటీ (AAI) ఆధ్వర్యంలో శనివారం మాక్ డ్రై రన్ నిర్వహించడం జరిగిందని ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎన్.కె. శ్రీకాంత్ తెలియ చేశారు. శనివారం నిర్వహించిన డ్రై రన్‌లో రాజమండ్రి విమానాశ్రయంలోని ATC, CNS, ఆపరేషన్స్, ఇంజనీరింగ్, ARFF విభాగాలతో పాటు భారత వాతావరణ శాఖ, ఇండిగో ఎయిర్‌లైన్స్, అలయన్స్ ఎయిర్‌లైన్స్, APSPF, గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీలు (GHA), హెలిగో చార్టర్స్ వంటి అన్ని సంబంధిత వాటాదారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో, పొగమంచు పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రామాణిక కార్యాచరణ విధానాలు, ప్రతి విభాగం మరియు వాటాదారుల పాత్రలు, బాధ్యతలు, అలాగే ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన సమన్వయం, మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాల కల్పనపై విస్తృతంగా చర్చించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనా విమానాల రాకపోకలను సురక్షితంగా, సమర్థవంతంగా మరియు సజావుగా నిర్వహించేందుకు ఈ డ్రై రన్ ఎంతో ఉపయోగపడుతుందని ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎన్.కె. శ్రీకాంత్ తెలిపారు. భారత విమానాశ్రయాల అథారిటీ ప్రయాణీకులకు సురక్షితమైన మరియు నాణ్యమైన విమానాశ్రయ సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## డిసెంబర్ 15న జిల్లాలో 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**(సందేశం టైమ్స్- రాజమహేంద్రవరం )** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 15 సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామ/వార్డు సచివాలయాల వరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం" కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అర్జీదారులు తమ వినతులను Meekosam.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, అర్జీల స్థితి తెలుసుకోవడానికి 1100 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, వికలాంగులకు అనుకూల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 ద్వారా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

# వాడపల్లి వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు




(సందేశం టైమ్స్- ఆత్రేయపురం )

ఆత్రేయపురం - వాడపల్లి ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి శనివారం అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కరోజులోనే రూ.60 లక్షల ఆదాయం లభించినట్లు దేవస్థానం డిప్యూటీ కమిషనర్, ఈవో నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెల్లవారుజామున ఉదయం 3గంటలకు ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9 గంటల వరకు కొనసాగినట్లు తెలిపారు. ఈ రోజు 70 వేల మందికి పైగా భక్తులు స్వామివారి దర్శనం చేసుకోగా, 25 వేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతి



శనివారం కిమ్స్, బోలినేని ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, సీనియర్ అసిస్టెంట్లు కుమార్, వర్మ, మనోజ్, జూనియర్ అసిస్టెంట్లు ప్రసాద్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వై. శ్రీనివాస్, నందీశ్వరుడు, ఏపుగంటి వెంకటేష్, సుబ్బారావు, తూము కాశి విశ్వనాథం, వెంకన్న, గ్రామస్తులు, అలాగే రావులపాలెం రూరల్ సీఐ సి.హెచ్ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్. రాము, పోలీసు సిబ్బంది పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశారు.





# ఘనంగా ఆత్మకమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం

- పరిశ్రమ కంటే ఎక్కువ ఆదాయం తెచ్చేలా వ్యవసాయం అభివృద్ధి చెందాలి.
- అన్నదాతలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండదండలు అందిస్తుంది
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు.

(సందేశం టైమ్స్- రావులపాలెం)

రావులపాలెం - వ్యవసాయం చేయడం నామోషీ కాదని, వ్యవసాయం ద్వారా పరిశ్రమల కంటే ఎక్కువ ఆదాయం తీసుకువచ్చేలా అధునాతన పద్ధతులు రావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం కాపు కళ్యాణ మండపం వేదికగా నూతనంగా నియమితులైన కొత్తపేట ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి అనంత కుమారి, బండారు శ్రీనివాస్,



ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి తదితరులతో కల్సి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కొత్తపేట బ్లాకు ఆత్మ కార్యవర్గానికి సంబంధించి ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమితులైన జక్కంపూడి సీతారామకృష్ణ బాలాజీ, జిల్లా రైతు సలహా కమిటీ సభ్యునిగా నియమితులైన కుదపా కృష్ణమూర్తి తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వ్యవసాయం నుంచి రూ.10వేలు, రూ. 15వేలో కౌలు వస్తే చాలు అని కొందరు రైతులు అనుకుంటున్నారని, అలా కాకుండా వ్యవసాయాన్ని స్వయం సమృద్ధికి ఆలంబనగా మార్చుకోవాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల అభివృద్ధికి నడుం కట్టాలనేదే ఆత్మ ప్రాజెక్ట్ ఉద్దేశ్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రకృతి సేద్యం, పరిశోధన, పర్యటనలు, మార్కెటింగ్, సాంకేతిక అభివృద్ధి అందించడం ద్వారా దిగుబడులు పెంచడం చేస్తాయని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో పాటు అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి ఈ కమిటీలు ప్రణాళికలు రూపొందిస్తాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అసలు ఆత్మ కమిటీలు ఏర్పాటు జరగలేదని, రైతులకు మేలు చేయాలన్న ఆలోచన లేకుండా అన్ని వ్యవస్థల్ని వైసీపీ నాయకులు నాశనం చేశారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి అనేక సహాయకాలు అందిస్తుందని అన్నారు. డ్రిప్ వ్యవసాయానికి 90శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తుందన్నారు. స్వయం సహాయక మహిళలకు ఏదైనా వ్యవసాయ అనుబంధ పరిశ్రమ పెట్టుకుంటే 35శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. కర్షకుల్లో అవగాహన పెంచడం కోసం రైతన్నా మీకోసం కార్యక్రమం ఈ మధ్యే జరుపుకున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఆగస్టులో రూ.5వేలు, నవంబర్ లో రూ.5వేలు జమ చేశామని, వచ్చే నెలలో మరో రూ.4వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుతున్నాయని, రూ.3వేల పింఛన్లు రూ.4వేలు అయ్యాయని, దివ్యాంగుల పింఛన్లు రూ.6వేలు అయ్యాయని, ఉచిత బస్సు పథకం అమలవుతుందని, ఇవన్నీ ఒక ఎత్తు అయితే వ్యవసాయం, రైతన్న బాగుండాలనే ఆలోచన మరో ఎత్తుగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్ పై దృష్టి సారించిందన్నారు. పశుసంవర్ధకం, ఉద్యాన పంటలు వంటి వాటి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

# 4 లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 13డిసెంబర్ 4 లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన "శ్రమశక్తి నీతి - 2025"కార్మికుల ఐక్యంగా తిప్పి కొట్టాలని డిసెంబర్ 15న "ఫ్లాగ్ డే" జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కిర్బి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అతిమేల మానిక్, సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య అన్నారు. ఈరోజు కిర్బి సిఐటియు యూనియన్ కమిటీ సమావేశం ఐడిఏ పాశమైలారంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరై వారు మాట్లాడుతూ డిసెంబర్ 7 నుండి 9 వరకు మెదక్ పట్టణంలో జరిగిన సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు జయప్రదంగా జరిగాయని అన్నారు. 4 లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి ఉరితాళ్ళు అవుతాయని అన్నారు. పెట్టుబడిదారులు మరింత లాభాలు గడించడానికి, కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేసుకోవడానికి 4 లేబర్ కోడ్స్ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. మన స్మృతి ఆధారంగా శ్రమ శక్తి నీతి - 2025 ను కార్మికులను బానిసలుగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వచ్చిందని అన్నారు. దీనిని కార్మికులు ఐక్యంగా తిప్పి కొట్టాలని అన్నారు. 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు ఈ మహాసభలు సందర్భంగా డిసెంబర్ 15న దేశవ్యాప్తంగా ఫ్లాగ్ డే నిర్వహించాలని సిఐటియు కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందని, యూనియన్లు ,అడ్డాల వద్ద సిఐటియు జెండావిష్కరణలు చేయాలని, నాయకులు, కార్యకర్తలు, సభ్యుల ఇంటి పైన జెండా కట్టి ఫ్లాగ్ డే ను జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ విఎస్ రాజు, యూనియన్ నాయకులు తలారి శ్రీనివాస్, నాగప్రసాద్, లక్ష్మణ్, ఏడుకొండలు, శంకర్, సుధాకర్, జైపాల్, మహేశ్వర్ రెడ్డి సుధాకర్ రెడ్డి, శ్యామ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ అభ్యర్థులు



సందేశం టైమ్స్, దేవరకొండ నియోజకవర్గం డిసెంబర్ 13 నల్గొండ జిల్లా, డిండి మండలం గుండ్లపల్లి గ్రామ పరిధిలోని ఏడ్లగడ్డతండాలో శనివారం బిఆర్ఎస్ పార్టీ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గిరామోని శ్రీనివాస్, 14వ వార్డ్ మెంబర్ అభ్యర్థి మూడవాత్ కవిత గ్రామంలోని ప్రజలను కలుసుకున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామస్తులతో మాట్లాడి, డ్రైనేజీ, రహదారులు, త్రాగునీటి వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను గమనించిన అభ్యర్థులు, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# జహీరాబాద్, మొగుడంపల్లి డీఆర్సీ సెంటర్లను -సందర్శించిన జిల్లా ఎస్పీ




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 13డిసెంబర్ సంగారెడ్డి జిల్లా లో ంపు (డిసెంబర్ 14) జిల్లా వ్యాప్తంగా 10 మండలాల్లో జరగనున్న రెండో విడత ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ శుక్రవారం జహీరాబాద్, మొగుడంపల్లి డీఆర్సీ సెంటర్లను సందర్శించారు. ఎన్నికల విధులకు వెళ్తున్న పోలింగ్ సిబ్బంది, రూట్ మొబైల్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ%ౌ% ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. డీఆర్సీ సెంటర్ నుంచి బయలుదేరినప్పటి నుంచి తిరిగి సెంటర్‌కు చేరేవరకు పోలింగ్ సిబ్బందికి, బ్యాలెట్ బాక్స్‌లకు పూర్తి భద్రత కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అనంతరం అన్ని దారుల వద్ద 100 మీటర్ల పరిధిలో వైట్ లైన్ లేదా సున్నపు ముగ్గు వేయించుకోవాలని, ఆ పరిధిలో ఎలాంటి ఎన్నికల ప్రచారానికి అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సీనియర్ అధికారులకు సమాచారం అందించాలని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే జిల్లా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ శివలింగం తదితర అధికారులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పథకాలు అమలు చేయాలి



(సందేశం టైమ్స్ - రాజమహేంద్రవరం )

అమరావతి వెలగపూడి సచివాలయంలో శుక్రవారం బీసి, వెనుకబడిన వర్గాల సంక్షేమ, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి సంజీవ రెడ్డి గారి సవితతో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు సమావేశం జరిగింది. గతంలో 2014 నుంచి 2019 వరకు బ్రాహ్మణ కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీ ఏ విధంగా దిగ్విజయంగా నడిచిందో, అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా బ్రాహ్మణ కార్పొరేషన్ ముందుకు నడిచేలా, బ్రాహ్మణ కార్పొరేషన్ కు భారీగా నిధులు మంజూరు చేయాలని కోరారు. 2014 నుంచి 2019 వరకు బ్రాహ్మణ కార్పొరేషన్ లో (వేదవ్యాస గాయత్రి,భారతి,వశిష్ఠ,చాణిక్య,కశ్యప,కళ్యాణమస్తు,గరుడ) ఉన్న పదకాలను కూడా తక్షణం అమలు చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని తెలియ చేశారు. ప్రతి నియోజకవర్గంలోనూ బ్రాహ్మణ భవనాలకు,అపర ఖర్మల భవనాలకు ప్రభుత్వ స్థలం ఇచ్చి, భవన నిర్మాణాలకు కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రైవేట్ అర్చకుడు, పురోహితులకు అర్హతను బట్టి ప్రతి నెలకు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం ఇచ్చేలా చూడాలని, దేవాలయాల్లో అర్చకులు పైన సిబ్బంది పైన, బ్రాహ్మణులపైన, పురోహితులపై అసభ్య పదజాలం వాడినా, దాడులకు ప్రయత్నించిన కఠినమైన అట్రాసిటీ చట్టాలు తీసుకుని రావాలని మంత్రి సవిత దృష్టికి తెచ్చారు. తాము చెప్పిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని సవిత భరోసా ఇచ్చారని తేజోమూర్తుల వెల్లడించారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail :
sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT,
Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006